ప్రజాశక్తి

మంగళవారం 5 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

4,5 లో

తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం శ్రేణులు, ప్రజలు

ప్రభుత్వాల విధానాల వల్లే ప్రజలపై భారాలు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో
తహశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఎం ధర్నాలు

రూ.16.30 లక్షల బయో ఉత్పత్తులు సీజ్

2 లో

నిల్వలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు





నియామక పత్రాలు అందిస్తున్న కలెక్టర్

8 మందికి కారుణ్య నియామకపత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు

వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు 08 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అందించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో ఆరుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా, ఒకరికి టైపిస్టుగా, ఒకరికి ఆఫీసు సబార్డినేట్‌గా నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న కాలేసి సెక్రెటరీ, జెటిబిఐ సిఇఒ

ఆర్‌విఆర్ అండ్ జెసితో జెఎన్‌టియు ఎంఒయు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిని స్టార్టప్ హబ్‌గా నెలకొల్పటంలో జెఎన్‌టియు-హైదరాబాద్ తోడ్పాటు అందిచేందుకు ముందుకు రావటం శుభపరిణామమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి స్టార్ట్ అప్ టెక్నాలజీ పార్క్ ఫౌండేషన్‌ను అభివృద్ధి చేసే క్రమంలో తమ భాగస్వామ్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన జెఎన్‌టియుతో సోమవారం కళాశాల యాజమాన్యం ఎంఒయు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఒప్పంద పత్రాలను కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, జెఎన్‌టియు జెటిబిఐ సిఇఒ తాడికొండ కార్తీక్ మార్చుకున్నారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంక్యూబేటర్ సెంటర్‌ను కార్తీక్ సందర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఐటిబి సెంటర్ కన్వీనర్ డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

రూ.16.30 లక్షల బయో ఉత్పత్తులు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఆర్.అగ్రహారంలోని రాజరాజేశ్వరి ట్రేడర్స్ షాపులో వ్యవసాయ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. పలు రకాల ఎరువులు, బయోస్టిములెంట్స్‌ను లైసెన్స్ లేకుండా, జి2, జి3 అనుమతి పత్రాలు లేకుండా షాపు ప్రొప్రైటర్ ఉన్నం ప్రసాదరావు విక్రయాలు చేపడుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో కోబ్రా, పొంటాక్ ప్లస్, సూపర్ స్మాష్, జింగిల్, సైరా, కాలిన్, డైకోరస్, ఎక్టివెట్, అపోలో, నియోమైట్ తదితర పేర్లతో ఉన్న బయోఉత్పత్తులను గుర్తించారు. 843 కిలోలున్న వీటి విలువ సుమారు రూ.16,30,171 ఉంటుందని అధికారులు తెలిపారు. అనుమతి లేని స్టాకును స్వాధీనం చేసుకొని 420 కేసు నమోదుకు స్థానిక లాలాపేట పోలీసు స్టేషన్ వారికి అప్పగించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ గుంటూరు సహాయ సంచాలకులు జె.శ్రీనివాసరావు, గుంటూరు అర్బన్ వ్యవసాయాధికారులు బి.కిషోర్, బి.అంజిరెడ్డి పాల్గొన్నారు.

గంజాయి విక్రేతకు పదేళ్లు జైలు, రూ. లక్ష జరిమానా

ప్రజాశక్తి- గుంటూరు లీగల్ : గంజాయి విక్రయిస్తూ పోలీస్లకు పట్టుబడ్డ గుంటూరు శ్రీనివాసరావుతోట 60 అడుగుల రోడ్డు కు చెందిన కలపాల ప్రతాప్‌కు పదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి సిహెచ్ రాజగోపాలరావు సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ప్రతాప్‌పై నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ వుంది. ఇతడు ఓ హత్య కేసులో ఇరుక్కోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టు ముట్టగా వాటి నుంచి బయట పడటం కోసం గంజాయి అమ్మి డబ్బు సంపాదించే వుద్దేశంతో గుంటూరు రైల్వే స్టేషన్‌కు వెళ్లి అక్కడ గంజాయి తాగే వాళ్లని కలిసి అది ఎక్కడ దొరుకుతుందని విచారించాడు. వారిచ్చిన సమాచారంతో వరంగల్ రైల్వే స్టేషన్‌కు వెళఌ ఓ సాధువుకు రూ.2 వేలు చెల్లించి 1250 గ్రాముల గంజాయి కొని దాన్ని గుంటూరు తెచ్చి 20 గ్రాముల చొప్పున పోట్లాలు కట్టి పొట్లం రూ.50కు విక్రయించ సాగాడు. దీనిపై 2017 ఫిబ్రవరి 14న నగరంపాలెం ఎస్ఐ సిహెచ్ రాజశేఖర్‌కు సమాచారం అందడంతో ఆయన వెంటనే స్థానిక తహశీల్దార్‌కు సమాచారం ఇచ్చి తన సిబ్బంది, మధ్యవర్తుల తో కలిసి శ్రీనివాసరావు తోటలోని హిందూ శ్మశాన వాటిక వద్దకు వెళ్లాడు. పోలీసు వాహనాన్ని చూసి అక్కడున్న ప్రతాప్ పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకున్నారు. ప్రతాప్ వద్ద పొట్లాలు కట్టిన కిలోన్నర గంజాయి దొరికింది. ప్రతాప్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దొరికిన గంజాయిలో కొద్ది మొత్తాన్ని పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ రిపోర్టు రాగానే నగరం పాలెం సిఐ వై.శ్రీధర్‌రెడ్డి కేసు దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఎపిపి టి.సాంబశివరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

ఏప్రిల్ కల్లా ఎంసిహెచ్ సముదాయం పూర్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఎంసిహెచ్ భవన కమిటీ (జింఖానా) చైర్మన్ డాక్టర్ బాబురెడ్డి సాగిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌తో భవన సముదాయం పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులో చదువుకుని అమెరికాలో స్థిరపడిన అనేకమంది పూర్వ విద్యార్థులు రూ.86 కోట్లతో ఎంసిహెచ్ చేపట్టారని, స్థానికులు కూడా ఆసుపత్రి అభివృద్ధి కోసం ముందుకొస్తే వారి పేర్లనూ గోడలపై ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం శృశ్రుత హాలులో పిడియాట్రిక్, పిడియాట్రిక్ సర్జరీ, గైనకాలజి విభాగాల హెచ్ఒడిలతో చర్చించారు.

ఉపాధ్యాయులు చరిత్రను తిరగరాయగలరు

అక్షయ విద్యాలయం డైరెక్టర్ వేలగ శ్రీవల్లి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఉపాధ్యాయులు తలచుకుంటే చరిత్ర తీరగరాయొచ్చని అక్షయ విద్యాలయం డైరెక్టర్ వేలగ శ్రీవల్లి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని అక్షయ విద్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మాజీ ఎంఇఒ విజయ్‌పాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల వద్ద కంటే ఉపాధ్యాయుల వద్దే విద్యార్థులు ఎక్కువ సమయం గడుపుతారని, వారి వద్దే ప్రతివిషయమూ నేర్చుకుంటారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను ఉపాధ్యాయులే తీర్చిదిద్దుతారన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే రాదని, అందుకే సొంతంగా ఎదిగి నలుగురికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని సూచించారు. తొలుత విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రామకృష్ణ. సిహెచ్.నాగేశ్వరరావు, యు.రగుబాబు, బి.అరుణ పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేస్తున్న అతిథులు, ఉపాధ్యాయులు

వర్షానికి కొట్టుకుపోయిన చప్టా

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని గోలి గ్రామ సమీపంలో గోలి వాగుపై చప్టా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తభించిపోయాయి. ఆదివారం ఉదయం వరకు మండలంలో 136 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో పాటు ఎగువన ఉన్న గ్రామాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చప్ట మీద నుంచి ప్రవహించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మండలంలోని మల్లవరం జెట్టిపాలెం పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు ఈ చప్టా మీద నుంచి రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. చప్టాను నిర్మించడానికి కొంత సమయం పడుతుందని ఆర్ అండ్ బి ఎఇ యూసుఫ్ పేర్కొన్నారు.

బాధ్యతలు చేపట్టిన పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి.రవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లాలో పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన డాక్టర్ జి.శోభారాణి బదిలీపై సివిల్ సర్జన్‌గా రీజనల్ లేబరేటరీ (గుంటూరు మెడికల్ కాలేజీ) గుంటూరుకు బదిలీ అయ్యారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 314.20 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

నోటీసు
మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA No.682/2021 in OS No.345/207
Between
బాలనాగు ప్రసన్న కుమార్ మరియు వగైరా ...పిటిషనర్ / వాది
Vs
మేరువ శ్రీనివాసరెడ్డి మరియు వగైరా ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
To
R1:-Meruva Subba Reddy, S/o Venkateswara Reddy, R/o D.No.4-21-56/4, Vishnu Nagar, Sai Baba Road, Guntur City.
R4:-Vidiyala Sukumar, S/o Late Subbaiah Devara, Retired Employee, R/o. Type 2 No 75/D, G.P.R.A Campus, Indira Nagar, Serilingampalli, Gatchi Boli, Ranga Reddy Dist, Telangana State.
R11:-Vidiyala Komali Devi, W/o Subbaiah Devara, R/o Door No.3-5-9, Back side Swamy Theater, Pattabhipuram, Guntur.
పై నెంబరు దావాలో రెస్పాండెంట్లు అయిన మీరు ఐ.ఎ దావా నందు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియచేయమని కోర్టు నోటీసు ఉత్తర్వులు అయిఉన్నవి. **ది.15-09-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట** స్వయముగా గానీ, ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 15-09-2023
కానాదిబొట్ల శ్రీనివాసమూర్తి
పిటీషనర్ తరపున న్యాయవాది, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.122/2020 ఇన్ ఓ.యస్.నెం.70/2015
బిట్వీన్
గుదె శ్రీనివాసరావు ... పిటీషనర్ / వాది
వర్సెస్
రుసుము కబ్బయ్య మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
టు,
1) రెస్పాండెంట్ నెం.4 : చలువాది పద్మ, భర్త : ప్రసాద్, తండ్రి : రుసుం కబ్బయ్య, హిందువు, వయస్సు 50 సం॥లు, నివాసం : గోరంట్ల గ్రామం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరుజిల్లా. (డి.ఎం.సి.)
పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్ 2 టు 4 వారలను 1వ రెస్పాండెంట్‌కు వారసులుగా చేర్చమని పై నెంబరు పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసులు పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్టువారు ది. 8-9-2023వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు, విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది: 8-9- 2023
ఇట్లు
కె.యస్.ఆర్. ఆంజనేయులు
పిటీషనర్ తరపు అడ్వకేట్,
నరసరావుపేట.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE::BAPATLA
I.P. No. 15 / 2023
BETWEEN:
Pathuri Rama Mohana Rao,S/o. Bheemaiah,R/o. Door No. 1-87, Doppalapudi(V),Ponnur (Md), Guntur Dist. ...Petitioner
AND
1)Vattikuti Sambasiva Rao, S/o.Ramakotaiah, R/o. Doppalapudi(V),Ponnur(Md),Guntur Dt.,2)Karri Malle-swara Rao,S/o.not known, R/o. Doppalapudi(V), Ponnur(Md),Guntur Dt., 3)Kondabrolu Srikanth, S/o. Bhaskara Rao,R/o.Doppalapudi(V), Ponnur(Md), Guntur Dt., 4)Kopparthi Narasimham, S/o. Satyanarayana, R/o.Doppalapudi(V), Ponnur(Md), Guntur Dt., 5)Kavuri Murali, S/o. Sambasiva Rao, R/o.Doppalapudi(V),Ponnur(Md),Guntur Dt., 6)Annavarapu Bhagya Rao, S/o. Sarabandi, R/o. Doppalapudi(V), Ponnur(Md),Guntur Dt., 7)Polavarapu Sarada @ Saradamba, W/o. Sambasiva Rao, R/o.Doppalapudi(V), Ponnur(Md), Guntur Dt., 8)Bonigala Gopala Rao, S/o.Ankamma, R/o.Mannava(V),Ponnur(Md),Guntur Dt.,9)Dara Nageswara Rao, S/o.Late Venkatappaiah, R/o. Jupudi(V),Ponnur(Md),Guntur Dt.,10)Maddu Ravi, S/o.Not known R/o.Jupudi(V), Ponnur(Md), Guntur Dt.,11)Vemula Chitti Babu@ Chittabbai, S/o. Amrutha Rao, R/o.Jupudi(V), Ponnur(Md),Guntur Dt.,
.... Respondents
పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.ని దాఖలుచేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.20-09-2023**కి వాయిదా వేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10.30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారాగాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనిచో మీపరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 20-09-2023.
చల్లపల్లి రాజీవ్ కుమార్
పిటీషనరు తరపు అడ్వకేట్, బాపట్ల. సెల్: 7569421789

ప్రకటన
మా క్లయింట్ కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, వైఎస్ఆర్ తాడిగడప కాపురస్తులు మేడసాని శ్రీనివాసరావు గారి కుమారుడు వెంకటరమణ గారి సంజాయిషీ పొంది యావన్మంది తెలియజేయునది ఏమనగా...
ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి మా క్లయింట్ మేడపాటి వెంకటరమణకు వారి తాత గారు అయిన అనుమోలు సత్యనారాయణ గారి ది. 10-3-1996వ తేదీన వ్రాసిన ఒక అన్ రిజిష్టర్ ఏరియా వీలునామా ద్వారా సంక్రమించినది. సదరు ఆస్తికి పట్టాదారు పాసుపుస్తకం, భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు నమోదు చేయుటకు తహశీల్దార్ గారికి అర్జీ నెం. FPLM7111000995, FPLM71110009952 మరియు FPLM71110009945 Dt : 01/09/2023 ద్వారా దాఖలు పరిచినారు. ఈ షెడ్యూల్ ఆస్తిపై పట్టాదారు పుస్తకం, భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు నమోదు విషయమై ఎవరికైనను అభ్యంతరం వున్నచో నేటి నుండి ఏడురోజుల లోపు ఈ విధానంతో వ్రాతపూర్వకంగా ఈ దిగువ అడ్రస్ రిజిష్టర్ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. లేనిచో సదరు ఆస్తికి పట్టాదారు పాసుపుస్తకం, భూ యాజమాన్య హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ యందు నమోదు విషయమై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించబడును. దర్మిలా వచ్చు ఎటువంటి అభ్యంతరములు మా క్లయింట్ గాని షెడ్యూల్ ఆస్తిని బైండు చేయజాలవు.
షెడ్యూల్ :- గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ - రిజిస్ట్రారు వారి ఇలాకా, తాడేపల్లి మండలం, గుండెమెడ గ్రామం, గ్రామ సర్వే నెం. 262-బి నందు గల య.0.60 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు: నటరాజ్ గారి ఆస్తి
దక్షిణం : నీటి బోరు కాలువ హద్దు
పడమర : కొమ్మారెడ్డి బసవేశ్వరరావు గారి ఆస్తి
ఉత్తరం : అనుమోలు వీరాంజనేయులు మరియు అనుమోలు రామకృష్ణ గారి ఆస్తి.
షెడ్యూల్ : గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా తాడేపల్లి మండలం, గుండెమెడగ్రామం, సర్వే నెం.86/సి నందు గల య.0.55 సెంట్లు వ్యవసాయభూమికి హద్దులు.
తూర్పు : జాయింట్ నీటిబోర్ కాలువ
దక్షిణం : నేతల సుబ్బారావు గారి ఆస్తి హద్దు
పడమర : అల్లూరి లోకేశ్వరరావు ఆస్తి
ఉత్తరం : అల్లూరి లోకేశ్వరరావు గారి ఆస్తి.
ఇట్లు
మేడసాని వెంకటేశ్వరరావు,
అడ్వకేట్,
అడ్రస్ : **40-11-13,** ఎన్‌టిఆర్ సర్కిల్, తంగెళ్ళమూడి కాంప్లెక్స్, పటమట, విజయవాడ-10. ఫోన్ : **94408 48222.**

27 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు జిల్లాలో వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న 22 మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఇంగ్లీషు మీడియం బోధించే ఉపాధ్యాయులకు సెంటా ఆన్‌లైన్ పరీక్ష ద్వారా 5 గురు ఉపాధ్యాయుల్ని ఎంపిక చేశారు.నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక వెంక టేశ్వరా విజ్ఞాన మందిరంలో జరిగే కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయులకు అవార్డులు అందచేయ నున్నారు. అవార్డులకు ఎంపికైన వారు మంగళవారం ఉదయం 8.30 గంటలకు వెంకటేశ్వరావి జ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో రిపోర్ట్ చేయాలని డిఇఒ పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 71/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Piduguralla Branch
Represented by its, Legal Officer. ..... Disputant

A N D

Sikhakolli Gandhi & Other .... Opponents

To
1. Sikhakolli Gandhi, S/o.Koteshwar Rao, Aged about 50 year, Occ: Record Asst in LIC Of India Vinukonda Branch, R/o. 29-543 Kothapet, Vinukonda, Guntur AP
2. Chiruvolu Gopala Krishna Kumar S/o. Nageshwar Rao Aged about 52 years, Occ: Assistant R/o. 29-1501 4th Line Vidhya Naghar Vinukonda AP
3. Kantamamaneni Venkateshwar Rao, S/o.Hanumaiah, Aged about 49 years, Occ: Assistant R/o. 6-163 GaneshNagar, Shambunipeta Vinukonda AP
4. Ghanta Surendhara Babu, S/o. Lakshameswara Rao Aged about 34 years, Occ: Cashier Finance R/o. 1-52 Lakshmipuram , Krishna, Krisshna AP

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 18/2017

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Kothamasu Pandu Ranga Rao & Other .... Opponents

To
1. Kothamasu Pandu Ranga Rao, S/o. Venkata Punna Rao, Hindhu Aged about 45 year R/o. 13th Ward, Opp: Ramalayam Street, Macherla Town ,Palandu Dist.
2. Parru Srinivas Rao, S/o. Chinna Ramaiah, Hindhu, Aged about 33 years, C/o. D No.13-2-26 ,Opp. Srinivas mahal, Macherla Town ,Palandu Dist.
3. Jinkala Venkateswarlu S/o. Pedanarasimhulu Hindhu Aged about 48 years, C/o.D No.14-2-252, Santhosh Nagar, Macherla Town ,Palandu Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No.49 /2019

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Chintha Rama Krishna & Other .... Opponents

To
1. Chintha Rama Krishna S/o. Peda Venkateshwarlu, Aged about 34 year Occ:Pvt Employee,R/o. H.No: 2-175/1 Main Road Durgi Post & Mandal, Palandu Dist.
2. Kammala Pichaiah S/o. Chinna Venkaiah, , Aged about 36 years, Occ: Teacher, R/o. D.No.5-73, Lachhamma Bavi Village Macherla Mondal, Palandu Dist.
3. Chintha Srinivas Rao S/o. Anjaneyulu Aged about 38 years, Occ: Sr Asst,R/o. H.No. 21-61-A Near Police Station , Durgi Post & Mandal, Palandu Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 157/2021

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Katta Sankara Rao & Other .... Opponents

To
1. Katta Sankara Rao S/o.Koteshwara Rao Aged about 41 year, Occ: Work Inspector R/o.Quarters No.12,NSP Quarters,Sattenapalli Town, Palandu District. AP
2. Perecharla Sambasiva Rao,S/o.Raghavaulu,Aged about 45 years,Occ: Lascar R/o.5- 21, Pedakura Padu, Palandu Dist. AP.
3. Gurakha Srinivas Rao S/o.Nara Bahadur, Aged about 43 years, Occ: Lascar, R/o.B/2 NPS Colony ,Sattenapalli, Palandu District. AP.
4. Annavarapu Srinivas Rao,S/o.Venkateswarlu, Aged about 39 years, Occ: Lascar R/o.5-20/35 Opp -Water Tank, Amaravathi P & M, Palandu District ,AP

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

ప్రకటన

మా క్లయింట్ ఎన్‌టిఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, ఆత్మకూరు గ్రామకాపురస్తురాలు, గొల్లపూడి కిరణ్‌కుమార్ గారి భార్య జ్యోతి గారి సంజాయిషీ పొంది యావన్మంది తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి మా క్లయింట్ గొల్లపూడి జ్యోతికి వారి అమ్మమ్మ గారయిన అనుమోలు సత్యనారాయణ గారి భార్య సీతమ్మ గారు ది.21-8-2004వ తేదీన వ్రాయించి ఇచ్చిన రిజిస్ట్రార్ దఖలు దస్తావేజు నెం. 6511/2004 ద్వారా సంక్రమించినది. సదరు ఆస్తికి పట్టాదారు పాసుపుస్తకం, భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు నమోదు చేయుటకు తహశీల్దార్ గారికి అర్జీ నెం. FPLM71110009943‹ Dt : 01/09/2023 ద్వారా దాఖలు పరిచినారు. ఈ షెడ్యూల్ ఆస్తిపై పట్టాదారు పుస్తకం, భూ యాజమాన్యపు హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు నమోదు విషయమై ఎవరికైనను అభ్యంతరం వున్నచో నేటి నుండి ఏడురోజుల లోపు ఈ విధానంతో వ్రాతపూర్వకంగా ఈ దిగువ అడ్రస్ రిజిష్టర్ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. లేనిచో సదరు ఆస్తికి పట్టాదారు పాసుపుస్తకం, భూ యాజమాన్య హక్కుపత్రం మరియు వెబ్‌ల్యాండ్ అడంగల్ యందు నమోదు విషయమై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించబడును. దర్మిలా వచ్చు ఎటువంటి అభ్యంతరములు మా క్లయింట్ గాని షెడ్యూల్ ఆస్తిని బైండు చేయజాలవు.

షెడ్యూల్ :- గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ - రిజిస్ట్రారు వారి ఇలాకా, తాడేపల్లి మండలం, గుండెమెడ గ్రామం, గ్రామ సర్వే నెం. 262-సి నందు గల య.0.49 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు: నటరాజ్ గారి ఆస్తి
దక్షిణం : అనుమోలు సాంబశివరావు మరియు అనుమోలు ఊర్మిళ గారి ఆస్తి హద్దు.
పడమర : అనుమోలు ఊర్మిళ నీటి బోదె కాలువ
ఉత్తరం : అనుమోలు సతీష్‌చంద్ర మరియు అనుమోలు హరీష్ గారి ఆస్తి.

ఇట్లు
మేడసాని వెంకటేశ్వరరావు,
అడ్వకేట్,
అడ్రస్ : 40-11-13, ఎన్‌టిఆర్ సర్కిల్,
తంగెళ్ళమూడి కాంప్లెక్స్, పటమట,
విజయవాడ-10. ఫోన్ : 94408 48222.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 182/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer. ..... Disputant

A N D

Meda Sambaiah & Other .... Opponents

To
1. Meda Sambaiah,S/o.Adanki, Aged about 43 year, Occ: Teacher R/o. HNo: 4-130,Near Water Tank, Pedapalakaluru Post Guntur Town & District.
2. Namburi Purnachandra Rao, S/o. Veeranjaneyulu, Aged about 45 years,Occ: Teacher, R/o.HNo:1-51, North Bazar, Lingarao Palem(V),Nadendla(M),Guntur District.
3. Machavarapu Srinivas Rao, S/o.Babu Rao, Aged about 45 years, Occ: **Teacher**, R/o. 2-41/09, Ponugupadu Post , Phirangipuram (M), Guntur District.
4. Gangolu RatnaSusheel, W/o. Kambala Rambabu, Aged about 58 years, Occ: **Teacher** R/o.1-42/3, MunasubBazar, Ponugupadu (V),Phirangipuram (M), Guntur (D).

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No.45/2019

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Miriyala Naga Krishna Mohan Rao& Other .... Opponents

To
1. Miriyala Naga Krishna Mohan Rao, S/o. Venkat Rao Hindu, Aged about 34 year, R/o. D.No.11-1-214, Turpubaavi Bazar, Macherla Town & Palandu Dist.
2. Mandalapu Madhu Babu, S/o. Venkateshwarlu, Hindu, Aged about 34 years, Occ: Asst Section Officer, R/o. H.No. 5-317, Kambhampudi (P), Macherla Town & Palandu Dist.
3. Vaddmguntla Chandra Shekar, S/o. Narayana Hindu, Aged about 30 years, Occ:Probatinla Officer, R/o H.No. 9-125, Neat Clock Tower Center, Macherla Town & Palandu Dist.
4. Vulli Prakash Rao ,S/o .Sowraiah Hindu, Aged about 45 years, Occ: Branch Manager R/o. Rayavaram (P), Macherla Town & Palandu Dist.
5. Beemanaboina Sudhakar Rao, S/o. Chennaiah, Hindu Aged about 34 years, Occ: Jr Engineer, R/o. Q.No: S-42 KCP Staff Colony, Macherla Town & Palandu Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**
Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 50/2019

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Mukkadala Nagaraju & Other ... Opponents

To
1. Mukkadala Nagaraju S/o. Nageshwar Rao , Hindu, Aged about 34 year, Occ: PVT Employee, R/o.SVR Complex, Rama Takies Line, Macherla Post & Mandal,Palandu District.
2. Golla Sandhya , D/o.Balaiah Hindu, Aged about 30 years, Occ:Railway Employee, R/o.H.No 20-50,Goutham Nagar, Maklkajgiri, Hyderabad.
3. Durbhakulananda Ashok Kumar, S/o. Koteshwar Rao, Hindu, Aged about 42 years, Occ: Asst Cashier, R/o. H.No. 7-12-8/7/8 Madavavari Veedi Repalla Post & Mandal Guntur District.
4. DevallaVenkata Rao, S/o Venkatesh warlu, Aged about 32 years, Occ: Business R/o.HNo 12-3-111, 25th Ward, Macherla Town, Palandu District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023** Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 77/2021

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Gorusu Sunitha & Other .... Opponents

To
1. Gorusu Sunitha,W/o.Gurunath Reddy,Aged about 24 years, Occ: Business R/o.Qno:B-3 Police Qutors, Pidugurall Town,Palandu District.
2. Pulukuri Anuradha, W/o. Mokkapati Poora Chandra Rao, Hindu Aged about 36 years, Occ: (APSRTC) Conductor R/o.H.No:4-177/5-2,Sivalayam Street Piduguralla Town,Palandu District.
3. Gorusu Guranatha Reddy, S/o.Rama Rao Aged about 34 years, Occ: Police Constable No: 4582 ,R/o. Q.no. Q3 Police Qutors Pidugurall Town, Palandu District
4. Mudavath Bala Krishna S/o.Rupla Naik, Hindu, Aged about 34 years, Occ: Police Constable- 3856, R/o. Q.No. S-1, At 6th Camp ,APSP Mangalagiri, Guntur District

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **23-09-2023**

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 168/2021

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Sattenapalli Branch
Represented by its, Legal Officer. .... Disputant

A N D

Pula Kalayani & Other .... Opponents

To
1. Pula Kalayani,W/o.Rama Krishna,Aged about 34year, Occ: House Wife R/o.HNo:1- 08, Anjaneya Swamy Bajaru, Narmalapadu, Karampudi,Palandu Dist.
2. Sali Chinnappa,S/o. Rayappa, Aged about 56 years,Occ: RTC Conductor, R/o H.No:2-111 Kantepudi (V), Sattenapali Post & Mandal, Palandu Dist.
3. Pula Rama Krishna S/o.Venkata Ramaiah, Aged about 37 years,Occ: B.M**,** R/o Hno:1-08 Near Anjaneya Swamy Bajaru Narmalapadu(V) Karampudi (M) Palandu(D).
4. Uppalapati Veera Brahmam S/o. Subba Rao, Aged about28years,Occ:BPO R/o.Hno:3-203/1, Ranga Central Kunkalagunta Post Nakarikallu (M), Palandu(D).

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 23-09-2023

Hence, you are hereby informed to appear before this court on 23-09-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //

J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist. NARASARAO PET,
Date: 25-08-2023

ప్రభుత్వాల విధానాల వల్లే ప్రజలపై భారాలు

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ - సిపిఎం సమరభేరిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ధర్నాలు - తహశీల్దార్లకు వినతిపత్రాలు

నరసరావుపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న అసమర్థ విధానాలే ధరల పెరుగుదలకు కారణమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, నిత్యావసర ధరలు, పన్నుల భారానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరిలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా పలు తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసి వినతిపత్రాలు ఇచ్చారు.

పిడుగురాళ్ల

మాచర్ల

యడ్లపాడు

క్రోసూరు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో విజయ్‌కుమార్ మాట్లాడారు. జీఎస్టీ ద్వారా ధరలను అదుపు చేస్తామని చెప్పిన కేంద్రం ఇప్పుడేం చేస్తోందని ప్రశ్నించారు. జీఎస్టీ అమలైతే 25 శాతమే పన్నులుంటాయని చెప్పి ప్రస్తుతం 58 శాతం వరకూ వేసి ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ ధర రూ.450 ఉండగా దాన్ని రూ.1200కు పెంచి ఇప్పుడు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కారనంగా రూ.200 తగ్గించారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీని బిజెపి విస్మరించిందని, రైల్వే శాఖలో 4.50 లక్షల ఉద్యోగాలు ఖాళీలున్నట్లు పార్లమెంట్లో రైల్వే శాఖ మంత్రి సమాధానమిచ్చారని, అయినా వాటిని భర్తీ చేయడం లేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 4 శాతం ఉన్న నిరుద్యోగం 9 శాతానికి పెరిగిందని, నిరుద్యోగులను ఆ పార్టీ తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. మరోవైపు ప్రజల్లో మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని మండిప డ్డారు. ప్రజలపై దారుణంగా భారాలేస్తున్న బిజెపికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు ప్రశ్నించాలన్నారు. రాష్ట్రంలో వైసిపి సైతం ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపిందని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదని నెలనెలా ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని విమర్శించారు. ప్రజలకు కష్టాలు, నష్టాలు తెచ్చిపెడుతున్న విధానాలపై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సూపరిం టెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు డి.శివకుమారి, పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, నాయకులు ఖాసీం, కె.ఆంజనేయులు, రబ్బాని, సుభాష్ చంద్రబోస్, సుభాని, కరిముల్లా, రసూల్, గోపీచంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ చక్రవర్తికి వినతి పత్రం ఇచ్చారు. నాయకులు టి.శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, కోటిరెడ్డి, షేక్ హిమాంబి, కవిరేశ్వరమ్మ, ఎన్.ఆదెమ్మ, జానీ, మాధవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచవరం

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో ఏపూరి గోపాలరావు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. లాల్‌హ్మాద్, మస్తాన్‌వలి జిన్నాబి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడారు. బి.మహేష్, వై.సురేష్, వెంకటరత్నం, శోభన్ కుమార్, వి.వెంకట్రావు, జ్యోతిష్‌రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని 1, 21 వార్డుల సచివాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చారు. సిపిఎం నాయకులు అవ్వారు ప్రసాద్‌రావు మాట్లాడారు. కె.శివదుర్గారావు, జె.రాజకమార్, బి.కొండలు, కె.ఆంజనేయులు, బి.పానకాలు, జి.శ్రీనివాసరావు, జి.ఏసురత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని రెంటపాళ్ల సచివాలయంలో కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని కోరారు. నాయకులు ఎం.నరసింహారావు, బి.రామారావు, డి.మేరమ్మ, జె.అనూష, డి.ప్రశాంతి, డి.అమూల్య, బి.కోటమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అచ్చంపేట

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహశీల్దార్ సిహెచ్ పద్మాదేవికి వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సబ్యులు జి.రవిబాబు మాట్లాడారు. నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, షేక్ హసన్, పంచాయతి కార్మికులు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఎస్.బాబు, పి.భారతి, ఎం.విల్సన్, కె.రోశయ్య, టి.ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక పోపూరి విజ్ఞాన కేంద్రం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నా చేసి అధికారికి వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు మాట్లాడారు. కె.రోశయ్య, జె.శంకరరావు, పి.సుబ్బారావు, ఎం.సీతారామయ్య, గురుస్వామి, వై.పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ఎం.వెంకటరెడ్డి, టి.అమరలింగేశ్వరరావు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, జి.జాలయ్య, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరావు, ఐ.సత్యనారాయణరెడ్డి, జి.నరసింహారావు, ఐ.వెంకటరెడ్డి, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ప్రజాశక్తి-పెదకూరపాడు

తహశీల్దార్ క్షమారాణికి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు వి.మాబు, నాగేశ్వరావు, శివ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావు మాట్లాడారు. నాయకులు బి.నరసింహారెడ్డి, సైదయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

తహశీల్దార్ విజయశ్రీ వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు, మొహిద్దిన్‌వలి, ఎస్.రాజ్‌కుమార్, రఫీ, నాగుల్ మీరా, రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, సిహెచ్.ఏషియా, జి.చిన్నప్ప పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి, వినుకొండ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి, బ్రాహ్మణపల్లి, నరగాయపాలెం, జాలలపాలెం, వెంకుపాలెం, చీకటిగలపాలెం, శివాపురం, నడిగడ్డ, కొప్పుకొండ, గణేశునిపాలెం, నీలగంగవరం, కొత్తపాలెం, పార్వతీపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలపై సచివాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చారు. విఠంరాజుపల్లిలో ఆసుపత్రి స్థలంలో సచివాలయం నిర్మాణం సరికాదని నాయకులు కె.హనుమంతరెడ్డి అన్నారు. వీరపనేని నగర్ వాసులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జలలపాలెం వెంకుపాలెం గ్రామాల వద్ద భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కొప్పుకొండ భూములను, గణేష్‌పాలెంలో మిగిలిన 250 ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలన్నారు. బొల్లాపల్లి మండలం ముగచింతలపాలెం, గంగుపాలెం, బొల్లాపల్లి, బండ్లమొట్టు, రేమిడిచర్ల, అయ్యన్నపాలెం, గరికపాడు, పమిడిపాడు, మేళ్లవాగు, రెడ్డిపాలెం, బిఎల్ కాలనీ, లాలీపురం, రాజానాయక్‌తండా, చక్రాయపాలెం, హనుమాపురం, మఱ్రిపాలెం, మేకలదిన్నే, గండిగనుమల, రావులాపురం తదితర గ్రామాల్లో ప్రచారం సాగింది. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించాలని నాయకులు కోరారు. శివరామకష్ణ, నాసర్ బి పాల్గొన్నారు.


రెంటపాళ్ల

అమరావతి

అచ్చంపేట

బెల్లంకొండ

చిలకలూరిపేట

పెదకూరపాడు

సత్తెనపల్లి

వినుకొండ

మాచవరం

ధరలను అదుపు చేయటంలో ప్రభుత్వాలు విఫలం

తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాల్లో వక్తల మండిపాటు

దుగ్గిరాలలో వినతి పత్రం ఇస్తున్న బి.వెంకటేశ్వర్లు తదితరులు

మంగళగిరి ధర్నాలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

తాడేపల్లి ధర్నాలో మాట్లాడుతున్న పాశం రామారావు

గుంటూరులో సిపిఎం సమరభేరీ ధర్నాలో నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి : పేదలకు కేరళ తరహా నిత్యవసర సరుకులు పేదలకు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సమరభేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం సిపిఎం మంగళగిరి పట్టణ, రూరల్ కమిటీ, రాజధాని కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరిలో సిపిఎం కార్యాలయం నుండి ప్రదర్శన నిర్వహించి కార్పొరేషన్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ధర్నాలో కృష్ణయ్య మాట్లాడుతు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్టంలోని వైసిపి ప్రభుత్వం రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు 4000 కోట్లు పైగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలను తూచా తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో సామాన్యులపై భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై కేశవరావు కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరభేరి మ్రోగించాలని పిలుపునిచ్చారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెత్త పై వేసిన పన్నును రద్దు చేయాలని అన్నారు. మంగళగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో అనేక సంవత్సరాలుగా ఇల్లు వేసుకొని నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కాజా, చినకాకాని, ఆత్మకూరు గ్రామాల్లో ఇల్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు ఎం పకీరయ్య మాట్లాడుతూ పేదల సమస్యలు పరిష్కారానికి ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. అధికారులు వచ్చేంతవరకు తాసిల్దార్ కార్యాలయంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ కు, తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కమలాకర్, బి కోటేశ్వరి ఏం భాగ్యరాజు, వివి జవహర్లాల్, ఎం బాలాజీమంగళగిరి రూరల్ పార్టీ నాయకులు టి ప్రసాద్ రెడ్డి, బి సత్యమారెడ్డి, ఓద్దంటి దుర్గారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేశ్వర్లు అన్నారు .స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తాసిల్దార్ కె మల్లేశ్వరి కి అర్జిని ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు విద్యుత్ ఛార్జీలు దేశవ్యాప్తంగా వందశాతం పెరిగాయి అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తుందని ఎద్దేవా చేశారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కుసుమ శ్రీదేవికి అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జట్టి బాలరాజు, ఎం నాగమల్లేశ్వరరావు కొండూరు కోటయ్య, వై బ్రహ్మేశ్వర రావు, డి ఏలేశ్వరావు, సిహెచ్ పోతురాజు, సిహెచ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : నిత్యావసర సరుకుల ధరలు ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా ఆకాశాన్నంటుతున్నాయని వీటిని దించేందుకు ప్రజలు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. అధిక ధరలు తగ్గించాలని, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని, నిత్యావసరాలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్లతో తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు సమరభేరి కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. ధర్నాకి సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు పట్టణ, రూరల్ గ్రామాల నుంచి ప్రజలు అర్జీలతో పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చే సమయానికి రూ.400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ.1200కు పెరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకుని గ్యాస్ బండపై రూ.200 తగ్గించడం సిగ్గుచేటన్నారు. నిజంగానే ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే రూ.400 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.భాస్కరయ్య, సూర్యారావు, నాయకులు జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో ఆరేళ్ల క్రితం టిడిపి హయాంలో విద్యుత్ సంస్థలకు నష్టం వచ్చిందని ఇప్పుడు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. . తాడేపల్లి ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు ఎక్కడున్న వారికి అక్కడే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని ఇళ్లస్థలాలపై కోర్టుల తీర్పులను వివరించారు. పేదలను బలి చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రవి, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, శాంతిశ్రీ, కె.కరుణాకరరావు, వేముల దుర్గారావు, డివి భాస్కరరెడ్డి, కె.బాబూరావు, వై.బర్నబస్, డి.విజయబాబు, కె.మేరి, పల్లె కృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ప్రజానాట్య మండలి రాష్ట్ర గాయకులు జగన్ గీతాలను ఆలపించారు. ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు భాగం ఎర్రబారింది.

ప్రజాశక్తి-గుంటూరు : అధిక ధరలను అరికట్టడంలో, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడంలో, ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నరశిస్తూ జరుగుతున్న సమరభేరిలో భాగంగా సోమవారం సోమవారం గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాల రావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ధర్నాలో నళినీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దశల వారీగా మద్యం నిషేధం అమలు చేస్తామని నమ్మించి, ఇప్పుడు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేపడు తున్నారన్నారు. అనంతరం మండల అధికారులకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ చిష్తి, నగర కమిటీ సభ్యులు బి.సత్యనారాయణ షేక్ ఖాసిం వలి, ఆది నికల్సన్, నగర నాయకులు ఎం. కళ్యాణి, సబూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.గుంటూరు తూర్పు మండల తహశీల్దారుకు, నల్లచెరువు సచవాలయ అడ్మిన్ సెక్రెటరీకి, వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కార్తీక్, సైదా, టి.శ్రీను, నక్కా మస్తాన్‌రావు, డి.కోటేశ్వరరావు, ఖాసింవలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్: నిడమర్రు 2 సచివాలయ కార్యదర్శికి సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, నాయకులు జయరావు, కె నాగరాజు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి - తెనాలి : వారం రోజులుగా సిపిఎం సమరభేరీ యాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రం ఇస్తున్నామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా, అనంతరం సమస్యలను వివరిస్తూ తాసిల్దార్ కె. రవిబాబుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్, సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్ వలి, పి జోనేష్, కె రవికుమార్, ఎస్ సుబ్రహ్మణ్యం, బ్రహ్మారెడ్డి, ఎన్ రాజ్యలక్ష్మి, పద్మ, ఆర్ వెంకటేశ్వర్లు, గౌరి, అంజి, వి లక్ష్మీనారాయణ, కె ప్రకాష్ పాల్గొన్నారు.

కొల్లిపర : కొల్లిపర తహశీల్దార్ నాంచారయ్యకు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, నాయకులు ములకా శివసాంబిరెడ్డి, కె చంద్రశేఖర్, ముక్కంటి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా నాయకులు కంచుమాటి అజయ్ కుమార్ ప్రసంగించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు చింతల భాస్కరరావు, కనగాల పూర్ణచంద్రరావు, యరవ అంజిరెడ్డి, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం : మండల తహశీల్దార్ కార్యాలయంలో సిపిఎం నాయకులు షేక్ మస్తాన్ వలి, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, సిహెచ్ సాంబశివరావు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలు పరిష్కరిచాలని కోరుతూ తహశ్లీల్దార్ మహబూబ్ సుభానికు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి రమేష్‌బాబు, కొత్తా వెంకట శివరావు, ముద్దన వెంకటేశ్వర్లు, చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాకుమాను : తహశీల్దార్ ప్రసాద్‌రావుకు నాయకులు కందుల శ్రీనివాసరావు తదితరులు వినతి పత్రం అందజేశారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బైరగాని శ్రీనివాసరావు ప్రసంగించారు. అనంతరం మండల ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బి రామకృష్ణ, షేక్ ఆదంషఫీ పాల్గొన్నారు.


తెనాలిలో వినతి

మేడికొండూరులో

నిడమర్రులో

పెదనందిపాడులో

ఫిరంగిపురంలో

తాడికొండలో

కొల్లిపరలో

దశలవారీగా సమస్యలు పరిష్కారం

పెదకాకాని తహశీల్దార్, ఎంపిడిఒ హామీ

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : పేదలు నివాసం ఉంటున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ డిమాండ్ చేశారు. సిపిఎం ప్రచారభేరీ సమస్యలు ప రిష్కరిం చాలని పెదకాకాని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం నాయకులు నన్నపనేని శివాజి అధ్యక్షతన సభలో నేతాజీ మాట్లాడుతు ప్రభుత్వం భూములలో గత 20 సంవత్సరాలుగా నిరుపేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న సుందరయ్య కాలనీ, శ్రీ లక్ష్మీ దుర్గ శివ కాలనీ , స్వర్ణ పూరి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, వడ్డెర కాలనీ లలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వలేదని పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దర్నా అనంతరం తహశీల్దార్ , ఎంపిడిఒకి వినతి పత్రం ఇచ్చారు.

పెదకాకాని ధర్నాలో మాట్లాడుతున్న వై నేతాజీ
సమస్యలు పరిష్కరిస్తామని హామీఇస్తున్న అధికారులు

సుందరయ్య కాలనీకి నెలరోజుల్లో పట్టాలు

ఈ సందర్భంగా తహసిల్దార్ పి. రత్నం మాట్లాడుతూ సుందరయ్య కాలనీకి నెల రోజుల లోపల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. శ్రీ లక్ష్మీ దుర్గ శివ కాలనీ, స్వర్ణ పూరి కాలనీ ప్రైవేట్ భూములని దీనిపై మంగళవారం చర్చిద్దామని అన్నారు. ఎన్టీఆర్ కాలనీ ఎండోమెంట్ భూమి అని, ఆ భూమికి నో ఆబ్జెక్షన్ కావాలని అన్నారు. ఎంపీడీవో మల్లేశ్వరరావు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ సిసి రోడ్లు వేస్తామని, స్వర్ణపూరి కాలనీ, ఎన్టీఆర్ కాలని పరిశీలించి మంచినీటి కుళాయిలు ఇస్తామని, నంబూరు ఆలీ రఫత్ నగర్ లోని రోడ్లు వేస్తామని, అంగన్వాడి సెంటర్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె సత్యన్నారాయణ, బి బాబురావు, బి సాంబయ్య, వి శివయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలపై వెనుకబడి ఉన్న మండలాలను సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ముందంజలోకి రావాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జగనన్నకు చెబుదాం,90 రోజుల పని దినాలు కల్పన, రీ - ఓపెన్ కేసులు అలాగే వైయస్సార్ ఆరోగ్యశ్రీ అమలు ఆరోగ్య శాఖకు సంబంధించి ప్రాథమిక,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డెలివరీ శాతం పెంచడం దానికి తగిన యాక్షన్ ప్లాన్ ద్వారా పురోగతిలోకి తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ సంఖ్య పెంచే విధంగా ఆయన సూచించారు. అలాగే పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా మెనూ ప్రకారం అమలు చేయాలని, విద్యార్థులు కు మరింత మందికి భోజన వసతి ఏర్పాటు చేశాలా చూడాలన్నారు. నాడు -నేడు కార్యక్రమం కింద అభివృద్ధి చేస్తున్న రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, పాఠశాలల అభివృద్ధిపై సమీక్షించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ సచివాలయాల ఏర్పాటు పురోగతిలోకి తీసుకురావాలని ఆయా మండలాధికారులను ఆదేశించారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ పాల్గొన్నారు.

సిఐ గా బాధ్యతలు స్వీకరించిన పి.కృష్ణయ్య

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి కష్ణయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్లలో పట్టణ సిఐ గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. పి కష్ణయ్య గతంలో టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లా అండ్ ఆర్డర్ నిర్వహిస్తామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు గుట్కా మట్కా పేకాట నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేర రహిత సమాజం కోసం పాటుపడాలి

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నూతన విద్య సంవత్సర తరగతుల ప్రారంభోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా ప్రొటెక్షన్ ఆఫ్ సిఐడి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సరిత పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కాకినాడ జేఎన్టీయూ ఎవల్యూషన్ డైరెక్టర్ బాలకృష్ణ, కళాశాల సెక్రటరీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు, ఏ ఓ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయాలన్నదే సంకల్పం

- తహశీల్దార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రెవిన్యూ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లిలో సుమారు కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన తహశీల్దార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కలిసి మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాంబాబు మాట్లాడుతూ కార్యాలయము అభివృద్ధితోపాటు చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని, ట్రెజరీ భవనాన్ని కూడా తిరిగి నిర్మిస్తామని చెప్పారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ ఎల్. శివశంకర్

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం భూముల రీసర్వే కార్యక్రమం చేపట్టిందని, అసైన్మెంట్ ల్యాండ్లకు శాశ్వత పరిష్కారం అందించి వాటిని అవసరమైతే అమ్ముకునేలా హక్కులు కల్పించామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో చుక్కల భూముల సమస్యకు కూడా పరిష్కారం లభించిందని చెప్పారు. పేద ప్రజానీకానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ధృఢ సంకల్పమని చెప్పారు. వీలైనంతవరకు రెవెన్యూ సంబంధిత విషయాలు రాజకీయ నాయకుల వద్దకు రాకుండా సమస్యలు మండల కార్యాలయంలోనే పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. గత పాలకులు ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని తొలగించామని ప్రతిపక్షాలు ఆందోళన చేశాయని, అభివృద్ధి పనుల నేపథ్యంలో పక్కన పెట్టామని, ఈ భవన నిర్మాణం పూర్తి కాగానే దానిని తిరిగి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అనేక సవరణలు తీసుకువచ్చిందని, ఇరవై ఏళ్ల క్రితం అసైన్డ్ ల్యాండ్ విషయంలో ప్రభుత్వం ఆర్డినెన్సు తీసుకొచ్చిందని త్వరలో నియమ నిబంధనలతో చట్టం రూపొందించడం జరుగుతుందన్నారు. 22 అడం గల్‌లో అన్ని సమస్యలు తొలగించామని, రైతు సమస్యలను ముందుండి పరిష్కరిస్తామని చెప్పారు. మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి , గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ , పక్కాల సూరి బాబు, రెవెన్యూ అధికారులు తదితరులు ప్రసంగించారు. సభలో రెవెన్యూ డివిజన్ అధికారి రాజకుమారి, మండల రెవెన్యూ అధికారి సురేష్, పురపాలక సంస్థ కమిషనర్ షమ్మీ, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వలను వెంటనే బాగుచేయించాలి

- నకరికల్లు సచివాలయం-1 ను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి-నకరికల్లు

నకరికల్లు సచివాలయం 1 ను ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ సోమవారం పరిశీలించారు. గ్రామాల్లో పంచాయతి కార్యదర్శి విధివిధానాలు, బాధ్యతల గురించి తెలుసు కున్నారు. ముందుగా గ్రామస్తుల నుండి ఫిర్యాదులు స్వీక రించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో కుక్కల బెడద ఎక్కు వగా ఉందని, పాఠశాలకు వచ్చే చిన్నారులను కరుస్తు న్నాయని దీపంగి ప్రకాష్, ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సమ స్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి పంచాయతీ కార్యదర్శి భావనారాయణను ట్రైనీ కలెక్టర్ ఆదేశించారు. సచివాలయంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు,సర్వీసులు సక్రమంగా చేరుతున్నాయో లేదా అని ఉద్యోగస్తులను అడిగి తెలుసుకున్నారు. సచి వాలయం బయట మురుగు కాల్వలను వెంటనే బాగు చేయించాలని కార్యదర్శిని ఆదేశించారు. ట్రైనింగ్ లో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా, నకరికల్లు, యడ్లపాడులలో పంచాయతి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాలని ఆమె చెప్పారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, క్రాప్ మిత్ర లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్‌ను నకరికల్లు సర్పంచ్ పరస అంజమ్మ దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నగేష్ పాల్గొన్నారు.

'జగన్ పాలనలో మిగిలింది చిమ్మచీకట్లే'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

దేశంలోనే అవినీతి చక్రవర్తిగా నిలుస్తోన్న ముఖ్యమంత్రి జగన్, చివరకు వైద్య విద్య సీట్లను కూడా వదిలి పెట్టలేదని మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. స్థానిక పండరీపురంలోని టిడిపి కార్యా లయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దుమారం రేపుతున్న పీజీ వైద్య నకిలీ సీట్ల ప్రవేశాలపై తక్షణం ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించాలని, వాస్త వాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. శాంతిరామ్ వైద్య కళాశాల యాజమాన్యం దొంగ ఎల్‌వో పీలను తీసుకొచ్చి ఇస్తే, వాటి ఆధా రంగా వైఎస్సార్ వైద్య విశ్వవిద్యాలయం అధికారులు ఎలా కౌన్సెలింగ్ నిర్వహిం చారని ప్రశ్నించారు. అధికారులు నిద్రపోతున్నారా? లేక తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ పనులు చేశారా? అన్నది నిగ్గు తేల్చాలన్నారు. అదే సమయంలో ఇటీవల శాంతిరామ్ వైద్య కళాశాల యజమాని వైసిపిలో చేరిక వెనుక అసలు గుట్టును ప్రజల ముందు ఉంచితే బావుంటుందని అన్నారు.ఒక్కసారి అధికార మివ్వండి.. తన పవర్ ఏమిటో చూపిస్తానన్న జగన్ , ఒక్కసారి పవర్ ఇచ్చినందుకే వరుసగా రెండేళ్లు పవర్ హాలిడే ప్రకటించాని జగన్‌పై విమర్శలు చేశారు. త్వరలో రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు కూడా బిజినెస్ హాలిడే ప్రకటించే అవకాశం లేకపోలేదని అన్నారు.

పేదలు కడుపు కొట్టిన ప్రభుత్వం: టిడిపి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు మూసివేసి పేదల కడుపు కొట్టిందని టిడిపి నియోజకవర్గ కన్నా లక్ష్మీ నారాయణ, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు నక్క ఆనంద్ బాబు విమర్శించారు. టిడిపి నేత మన్నెం శివనామల్లేశ్వర ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌కు సోమవారానికి 365వ రోజుకు చేరింది ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్ బాబులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైన వైసిపి పాలన అన్నా క్యాంటీన్ మూసివేత వరకు కొనసాగిందని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారాలను మోపడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఎన్టీఆర్ డాక్టర్ కోడెల విగ్రహాలకు పూలమాల వేసిన ఘనంగా నివాళులర్పించారు.

ఎండుతున్న పంటలు

ప్రజాశక్తి-ఈపూరు

వైసీపీ పాలనలో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఎ.ముప్పాళ్ళ లో 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటనలో పాల్గొన్న జీవి ఆంజనేయులు ,ఈ టిడిపి అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతి నిధి ఆర్. జగ్గారావు, మాజీ సర్పంచ్ ఎం.నరసింహారావు,టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా ఉత్తమ ప్రిన్సిపల్ గా మోహన్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల పల్నాడు జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ ఎస్.మోహన్ జిల్లా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు కు ఎంపికయ్యారు. మంగళవారం నరసరావుపేటలో కలెక్టర్ శివశంకర్ లోతేటి చేతులు మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌ను పలువురు అభినందించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని మాధురి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సెంటా(సెంటర్ ఫర్ టీచర్ అక్రి డైటేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్ష ద్వారా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా జిగురు మాధురి ఎంపి కయ్యారు. సత్తెనపల్లి 23వార్డులో మండల పరిషత్ పాఠ శాలలో ఆమె సెకండరీ టీచర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా మాధురి ని మండల విద్యా శాఖాధికారి-1 ఎ.శ్రీనివాస రావు, విద్యాశాఖాధికారి -2 రాఘవేంద్ర రావు, కాంప్లెక్స్ చైర్మన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లలితా ప్రియదర్శి ప్రధానో పాధ్యాయురాలు పుప్పాల వెంకటేశ్వర్లు అభినందించారు.

సాల్మన్ రాజును అభినందించిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్న సత్తెనపల్లి మండలం వెన్నాదేవి ఎంపీపీఎస్ ఉపా ధ్యా యులు జి.సాల్మన్ రాజుకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మంగళవారం ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా ఈ అవార్డును ఆయన అందుకోనున్నం దున ఎస్‌టియు పక్షాన అభి నందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో మండల ఎంఇఒ-1 అండ్ 2 శ్రీనివాస రావు, రాఘవేంద్రరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి , ఉపా ధ్యాయులు రాజేందర్ కుమార్, రమేష్‌బాబు ఉన్నారు.

టిడిపి నాయకుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెదకూరపాడు : అక్రమ కేసులో జైలు జీవితం అనుభవిస్తున్న టిడిపి నాయకుడు పాటిబండ్ల రత్తయ్య కుమార్తె వివా హానికి తెలుగుదేశం పార్టీ బాసటగా నిలిచింది. సోమ వారం మాజీ ఎమ్మెల్యే, పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, జిల్లా టిడిపి కార్యదర్శి, మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్, ఇతర నాయకులు కలిసి రూ.1.50 లక్షలను రత్తయ్య, దీప దంపతులకు అందజేశారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

ప్రజాశక్తి -గుంటూరు సిటీ

జిల్లాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యలపై సంబంధిత అధికారు లతో ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదుల సమస్య లను సత్వరమే పరిష్కరించాలని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయం, కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పలు ప్రాంతాలు నుండి వచ్చిన ప్రజలకు సంబం ధించిన అర్జిదారులను పిటీషన్లు ఎస్పీ స్వీకరించారు. స్పందన కార్యక్రమం లో ఎక్కువగా ఆస్తి వివాదాలు, కుటుం బ కలహాలు, అదనపు కట్నం కోసం భర్త/అత్తారింటి వేదింపులు, ఉద్యోగ మోసాలు, భూవివాదాలు, ఆర్థిక మొసాలు, సైబర్ నేరాలు, సంబంధిత సమస్యలతో ఎక్కువ మంది వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, తో పాటు డిఎస్పి శ్రీనివాస రావు, వెస్ట్ డి.ఎస్.పి ఉమామహేశ్వర రెడ్డి, దిశ డి.ఎస్.పి రామా రావు పాల్గొన్నారు

విదేశాల్లో ఉద్యోగాల పేరిట టోకరా

నిరుద్యోగ యువతనే లక్ష్యంగా చేసుకొని విదేశాల్లో లక్షల జీతంతో ఉద్యోగాలంటూ నిరుద్యోగులకు ఆశ చూపించి సుమారు రూ.73 లక్షలు దోచుకున్న సం ఘటన సోమవారం ఎస్పీ గ్రీవెన్స్ లో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని డోకిపర్రు గ్రామానికి చెందిన తోట రాంబాబు కుమారుడు తోట బ్రహ్మానందం 9 నెలల క్రితం విదేశాల్లో తనకు చాలా కంపెనీలతో పరిచయాలు ఉన్నాయని,విదేశీ వీసాలతో కూడిన ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు మాయ మాటలు చెప్పి తమ వద్ద నుండి రూ.73 లక్షల వసూలు చేసి ఉడయించాడని 14 మంది బాధితులు గ్రీవెన్స్ లో జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆసిఫ్ ఎదుట కన్నీళ్లు పెట్టు కున్నారు. విదేశాలలో కన్సల్టెన్సీలు ఏర్పాటు చేసుకునే లైసెన్స్ ఇప్పిస్తానని, తన వద్ద నుండి రూ.20 లక్షలు వసూలు చేశాడని మేడికొండూరు మండలానికి చెందిన తురకపాలెం వాసి అబ్దుల్ సుభాని మీడియాకు వివరిం చాడు . ఇప్పుడు ఫోన్ చేస్తుంటే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని దీంతో మోసపోయానని గ్రహించి పోలీసుల వద్దకు వచ్చానని చెప్పారు.

సాఫ్ట్వేర్ జాబ్ మానేసి మరి, రూ. 5 లక్షలు అప్పు చేసి బ్రహ్మానందానికి ఇచ్చినట్లు నగరానికి చెందిన చాం దిని తెలిపింది. తురకపాలెం చుట్టుపక్కన పది గ్రామాల్లోని నిరుద్యోగ యువత నుండి వసూలు చేసిన డబ్బులతో డోకిపర్రులో పొలాలు కొన్నాడని ఆరో పించారు.

ఆసిఫ్ ఖాన్ గా పేరుతో పాటు అడ్రస్ తెలంగాణకు మార్చుకొని దొంగ పాస్‌పోర్టుపై మలేషియాలో ఉంటున్న బ్రహ్మానందం అలియాస్ ఆసిఫ్ ఖాన్ ను భారత్‌కు రప్పించి తమకు న్యాయం చేయాలని బాధితులు ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

మా బంధువుల నుండి నన్ను కాపాడండి

బొంగరాలబీడుకు చెందిన బొందలపాటి దానమ్మ తన కుటుంబ సభ్యులైన గుడిపుడి, రమణ, గుడిపూడి అశోక్ చక్రవర్తి, చల్లా విజయలక్ష్మి, అశోక చక్రవర్తి, బొందలవాటి గురవమ్మ, బొందలపాటి. కోటేశ్వరావు, తొందలపాటి. అరుణ కుమారి, బందులపాటి,అంకమ్మ, తప్పెట్లు, అరుణ కుమారిల నుండి తనకు ప్రాణహాని ఉందని ఎస్పీని కలిసి వాళ్ల గోడు వెళ్ళగక్కారు.

శనివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఈ పది మంది తమ ఇంటి లోపలికి వచ్చి కర్రలతో, రాడ్ల దాడి చేసి కొట్టుకుంటూ బయటికి తీసుకువచ్చారని మీడియాకు తెలిపారు. తనకు రమణ ఇవ్వాల్సిన రూ.50 వేలు అడిగినందుకే ఇలా చేశారని చెప్పు కొచ్చారు. ఈ విషయమై అరండల్ పోలీస్ స్టేషన్లో కం ప్లైంట్ ఇస్తే నన్ను కొట్టిన వారిని వదిలిపెట్టి నన్నే పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని పేర్కొన్నారు.

చెత్త పన్నును పెన్షన్‌లో కట్ చేస్తే.. వాలంటీర్ సస్పెన్షనే: కమిషనర్

ప్రజాశక్తి-మంగళగిరి

చెత్త పన్నును వృద్ధాప్య పెన్షన్ లో గాని, రాజధాని గ్రామాల్లో ఇస్తున్న పెన్షనల్లో గానీ వాలంటీర్ కట్ చేస్తే వాలంటీర్‌ను సస్పెండ్ చేస్తానని మంగళగిరి,తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ యు.శారదా దేవి చెప్పారు. సమరభేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఎం నాయ కులు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళినప్పుడు ఈ అంశంపై చర్చ జరిగింది. కమిషనర్ దృష్టికి సిపిఎం నాయకులు పెన్షన్లు చెత్త పన్ను కట్ చేస్తున్నారని వివరించారు. దీనిపై కమిషనర్ స్పం దించి తమ దృష్టికి ఆధారాలతో సహా తీసుకువస్తే ఆ వాలం టీర్‌ను సస్పెండ్ చేస్తానని అన్నారు.

ఆట వస్తువులు అందజేత

ప్రజాశక్తి - కాకుమాను

మండల విద్యా వనరుల కేంద్రం కాకుమానులో 44 పాఠశాల ల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యా శాఖ ధికారులైన ఎమ్ ఇ ఓ కె ఫ్ కెనడీ ఎమ్ ఇ ఒ-2 కొల్లి విజయ భాస్కర్ చేతుల మీదుగా ఆట వస్తువులు, శుభ్రతకు సంబంధించిన వస్తువులు పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్ ఇ ఓ కెఎఫ్ కెనడీ మాట్లాడారు.

సిరిపురంలో ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని సిరిపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లను సోమవారం గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాలను ఎంతో అభివృద్ధి చేస్తు న్నారని అన్నారు. కార్యక్రమంలో మేడికొండూరు ఎంపిపి మన్నవ స్వప్న రాజేష్, జెడ్పీటీసీ కందుల సిద్దయ్య ,సర్పంచ్ కుంభ త్రివేణి పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎ.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చేబ్రోలు

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నారాకోడూరులో పని చేస్తున్న గణిత శాస్త్ర ఉపా ధ్యాయుడు ఎ .శ్రీనివాసరావు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక య్యారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. గ్రూప్-2 ఏఎస్ఓ ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ వదులుకొని ఉపాధ్యాయునిగా కొనసాగేందుకే అయన ఇష్టపడ్డారని అన్నారు.అయన ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించారని తెలిపారు.కళలు, నాటికలు, కథలు, కవితలు,సన్మాన పత్రములు రాయటలో శ్రీనివాస రావు మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అని కొనియాడారు.గణితంలో టేబుల్ మేడ్ ఈజీ ఆవిష్కరణలో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును పేరెంట్స్ కమిటీ చైర్మన్ డి. అంకమ్మరావు, ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినం దించారు.

పలుచోట్ల ఉపసర్పంచ్‌లు ఏకగ్రీవం

ప్రజాశక్తి-దుగ్గిరాల

దుగ్గిరాల, మోరంపూడి ఉపసర్పంచ్ ఎన్నికలు సోమ వారం ప్రశాంతంగా ఏక గ్రీవంగా జరిగాయి. దుగ్గిరాల ఉపసర్పంచ్ గా షేక్ నాగూర్, మోరంపూడి ఉపసర్పంచ్ గా చిలి విజయకుమార్ ఎన్నికయ్యారు. ఇఒపిఆర్‌డి శ్రీని వాసరావు ఎన్ని కల అధికారిగా వ్యవహరించారు. అనం తరం దుగ్గిరాల ఉప సర్పంచ్ గా ఎన్నికైన షేక్ నాగూర్ ను సర్పంచ్ బాణావత్ ఖుషీ బాయ్, యార్డు చైర్మన్ షేక్ బాజీ, జడ్పిటిసి మేకతోటి అరుణ, వైసిపి నాయకులు కంభంపాటి క్రాంతికుమార్, బాణావతి వెంక టేశ్వర నాయక్, షేక్ జానీ బాషా, దాసరి వీరయ్యలు శాలువాలు పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా తాను పదవి చేపట్టడానికి సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి నాగూర్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాశక్తి-నకరికల్లు

గుండ్లపల్లి ఉప సర్పం చుగా జూపల్లి మోషేను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈవోపీ ఆర్డి గిరిధర్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఈవోపీఆర్డి మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఉప సర్పంచ్ ఐదవ వార్డు నెంబర్ ఆదిరెడ్డి అనారోగ్య కారణాలతో రాజీనామా చేయడంతో ఉప సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడింది. సోమవారం వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఉప సర్పంచ్ గా నియమాక పత్రం అందజేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని ముస్సా పురం ఉపసర్పంచ్ గా బత్తుల విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు ఈవోపీఆర్డీ శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం ఆ గ్రామంలో ఉప సర్పంచ్ ఎన్నిక జరిగింది. ఎనిమిదవ వార్డు మెంబర్ గా ఎన్నికైన విజయలక్ష్మిని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి- చేబ్రోలు

చేబ్రోలు నూతన ఉప సర్పం చ్‌గా 13వ వార్డు సభ్యుడు గువ్వాడ పెద్ద చౌడయ్య ఎన్నిక. ఉపసర్పంచ్ గా చేబ్రోలు నాగేశ్వరరావు పదవీ కాలం ముగియడంతో సోమవారం వార్డు సభ్యులు సమావేశం జరిగింది. ఉపసర్పంచ్ ఎన్నికలో 12 మంది వైసిపి వార్డు సభ్యులు బలపరిచిన అభ్యర్థి గువ్వాడ పెద్ద చౌడ య్య అత్యధిక మెజారిటీతో గెలు పొందారు. పెద్ద చౌడ య్యకు జిడిసిఎంఎస్ డైరెక్టర్ నారా కోడూరు మాజీ సర్పంచ్ కుర్రా పాములు, గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కె.రాజేంద్ర ప్రసాద్‌లు అభినందించారు.

ప్రజాశక్తి-యడ్లపాడు: కోట గ్రామ పంచాయతీ ఉప సర్పం చ్ గా 7వ వార్డు సభ్యురాలు బోరుగడ్డ సరోజినీ ఎంపికయ్యారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు వీటిజెఎం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పట్టణంలోని వీటిజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పి.సతీష్, కె.దుర్గా ప్రసాదులు ఎంపికయ్యారు. ఎంపికైనట్లుగా కళాశాల కరస్పాండెంట్ వి వెంకట తాతారావు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుండి 10 వరకు నెల్లూరు జిల్లా కావలిలో ఈ పోటీలు జరిగాయి. ఈ సంద ర్భంగా సోమవారం కళాశాలలో నిర్వహించిన ఒక కార్య క్రమంలో విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ జి నాగేశ్వర రావు, వ్యాయామ అధ్యాపకులు టి.రవి అభినందించినట్లు పేర్కొన్నారు.

గురుబ్రహ్మ కవితలపోటి విజేత గా ఆళ్ళ

ప్రజాశక్తి-తెనాలి

గురుపూజోత్సవాన్ని పుర స్కరించుకుని గాయత్రి సాహిత్య ఆధ్యా త్మిక వాహిని ఆధ్వర్యంలో 'గురుబ్రహ్మ' అంశంపై ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన తెలుగు వచన కవితల పోటీలలో పట్టణానికి చెందిన కవి ఆళ్ళ నాగేశ్వరరావు విజేతగా నిలిచారు. 'దైవ స్వరూపులు' శీర్షికతో రాసిన ఆయన ఈ కవిత రాశారు. నిర్వాహక సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముట్నూరు ఉపేంద్రశర్మ పంపిన విజేత ధ్రువీకరణ పత్రాన్ని వాట్సప్ వేది కగా సోమవారం అందుకున్నట్లు ఆళ్ళ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయనను పట్టణానికి చెందిళ కాకరపర్తి సుబ్రహ్మణ్యం, వి. భీమేశ్వర ప్రసాద్, బాల సాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీమ్ జానీ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత యం.వి. రఘునాథ రావు, డా. ఐనాల మల్లేశ్వరరావు, రంగిసెట్టి రమేష్ అభినందించారు.

శ్రమే ఆయుధంగా శ్రీ వేద ఐఐటి అకాడమీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

శ్రీ వేద ఐఐటి అకాడమీ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు

శ్రమనే ఆయుధంగా చేసుకొని గత 22 సంవ త్సరాలుగా అనూహ్య విజ యాలను సాధిస్తూ ఉన్నామని ఈ సంవత్సరం 2023 ఎస్ఎస్సి ఫలితాలలో ప్రభం జనం సృష్టించామని శ్రీ వేద ఐఐటి అకాడమీ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన 53 మందిలో 600 మార్కులకు గాను 587,584,581 అత్యధిక మార్కులతో పాటు 570 కి పైగా ఎనిమిది మందికి 550 కి పైగా 13 మందికి 500కు పైగా 29 మంది విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు సాధించాము. మారుతున్న విద్యా విధానానికి (%చీజూ%) అనుగుణంగా ఈ సంవత్సరం ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఐఐటి నీట్ లలో విద్యార్థులు నీట్ సాధించే విధంగా ఫౌండేషన్ కోర్సులను పూర్తిస్థాయిలో పగడ్బందీగా టెన్త్ ఉపాధ్యాయుల నేతృత్వంలో మ్యాక్స్ ఫిజిక్స్ ,కెమిస్ర్ట, బయాలజీ సబ్జెక్టుల నందు శిక్షణను ఇస్తున్నాము ఈ విద్యా సంవత్సరం నుండి అన్ని వసతులతో కూడిన విద్యా సంస్థ యొక్క రెండవ క్యాంపస్ (కట్టెంపూడి అడ్డరోడ్) ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ సంస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పిల్లల ఆశయాలను నెరవేరుస్తామని అన్నారు. 'మంచి భవిష్యత్తుకు మార్గం శ్రీ వేద' అని నిరూపించుకుంటామని ఆయన చెప్పారు.

నెలలో తొలి సోమవారం చేనేత వస్త్రధారణ

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పిలుపు

చేనేత పరిరక్షణకు వినూత్న నిర్ణయం - చేనేత వస్త్రధారణలో కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

భారతదేశ సంస్కృతి సంప్రదాయాలలో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో చేనేత రంగానికి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా చేనేత రంగంలో కొనసాగుతున్న చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు జిల్లా కలెక్టర్ సమావేశంలో వివరించారు. జిల్లాలో 3 ప్రత్యేక చేనేత క్లస్టర్‌లను ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు ఆర్థిక సహకారం, పెన్షన్లు, వ్యాపార అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. చేనేతలను ప్రోత్సహించేందుకు జిల్లాలో ప్రతినెల మొదటి సోమవారం జిల్లా అధికారులంతా చేనేత వస్త్రాలను ధరించి విధులకు హాజరు కావాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా అధికారులంతా చేనేత వస్త్రాలను ధరించి విధులకు హాజరయ్యారు.

ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు : ఉపాధ్యాయ దినోత్సవం రోజూ జీతాలు అందక ఉపాధ్యాయులంతా ఆవేదనలో ఉన్నారని తక్షణమే జీతాల సమస్య పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ కోరారు. ఈమేరకు జిల్లా ఖజానా అధికారి పి.రాజగోపాలరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు నిలిపివేయగా, ఈనెల బదిలీలతో సంబంధం లేకుండా అందరికీ నిలిపివేశారని తెలిపారు. ఉపాధ్యాయులందరి పొజిషన్ ఐడిలు, క్యాడర్ స్ట్రెంగ్త్ అప్‌డేట్, బ్యాపింగ్ మొదలైన గందరగోళం సృష్టించి జీతాల చెల్లింపు ప్రశ్నార్థకం చేశారన్నారు. టీచర్లు ఎక్కువ మంది ఇల్లు, చదువులు, మొదలైన లోన్లకు ఇఎంఐ గడువు దాటిపోయి, పెనాల్టీల చెల్లించాల్సి వస్తుందన్నారు. కావున ఉపాధ్యాయుల జీతాల సమస్యల పరిష్కారానికి అవసరమైన సిబ్బందిని, అదనపు సమయాన్ని కేటాయించేలా చూడాలని, ఎస్‌టిఓలు అందరూ జీతాల బిల్లులు వేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డిటిఓ స్పందిస్తూ తమ స్థాయిలో చేయాల్సిన పనిని వెంటనే పూర్తి చేయటానికి సిబ్బంది కృషి చేస్తుందని, అదనపు సమస్యలు రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు షకీలాబేగం, వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

కిట్స్‌లో బీ.టెక్ తరగతులు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కాలేజి చైర్మన్ కోయి సుబ్బారావు

ప్రజాశక్తి-గుంటూరు : కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో 2023-24 విద్యా సంవత్సరం బి.టెక్ మొదటి సంవత్స రం తరగతులు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కళాశాలలో నూతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్ర మానికి హాజరయ్యారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు, ఉపాధి అవకాశాలు అందించటమే లక్ష్యం కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయటానికి రకరకాల ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వీటి వల్ల తమ కళాశాలకు జాతీయ స్థాయిలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు వచ్చిందన్నారు. కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్నారని, ఆధునిక పోకడలతో విద్యను అలక్ష్యం చేయకుండా మెలిగేలా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.హరిబాబు కోర్సులు, పరీక్ష విధానం, శిక్షణా తరగతుల గురించి వివరించారు.

కళ్లం ఇంజినీరింగ్ కాలేజీలో ..

మాట్లాడుతున్న మోహనరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : కళ్లం ఇంజినీరింగ్ కాలెజిలో బి.టెక్ మొదటి సంవత్సరం తరగతులు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కళ్లం మోహనరెడ్డి మాట్లాడు తూ విద్యార్థులు చదువుతోపాటు, అన్ని అంశాల్లో ఎదుగుతూ ఉత్తమ ఇంజినీర్లుగా తయారవ్వాలని కోరారు. కార్యక్రమం లో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ ఉమాశంకర్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువు నేర్చుకొని సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కాలేజి వైస్ ప్రెసిడెంట్ పి.వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, బిఎస్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీనివాసులు, కళాశాల ఉపాధి కల్పనాధికారి డాక్టర్ పియల్ మాధవరావు ప్రసంగించారు.

మలినేనిలో బీ.టెక్ తరగతులు ప్రారంభం

మాట్లాడుతున్న కాలేజి చైర్మన్

ప్రజాశక్తి-గుంటూరు : పుల్లడిగుంటలోని మలినేని ఇంజినీరింగ్ కాలేజిలో సోమవారం బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎస్.సుధీర్‌కుమార్, కాలేజి చైర్మన్ మలినేని పెరుమాళ్లు పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌కు చక్కని బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. సుధీర్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలు అద్భుతంగా రాణించటానికి సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసకుమార్, జె.కిషోర్‌బాబు పాల్గొన్నారు.

స్పందన సమస్యలు గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టర్ స్పందనకు 152 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమంలో అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా తిరిగి రీఓపెన్ కాకుండా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, డిఆర్ఓ కే.చంద్ర శేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. వెంకటశివరామి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలిత జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 152 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్త స్థాయిలో అర్జీలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను 15 రోజులకొకసారి శుభ్రం చేసి, క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామాలలో రక్షిత మంచినీరు సరిగా ఫిల్టర్ కావట్లేదని, కావున ఫిల్టర్‌లు మార్చడానికి చర్యలు తీసుకో వాలన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, వాలంటీర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ఉద్యోగుల ఈకేవైసీ పెండింగ్ లేకుండా చేయించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా, మెప్మా, హౌసింగ్ పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, వెంకట నారాయణ, వేణుగోపాల్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య, డిపిఓ కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువులు ఆగిపోయాయి

ఎన్ఐడిఏ విద్యా సంస్థల యాజమాన్య నిర్వాకం వల్ల తమ పిల్లల చదువులు ఆగిపోయాయని, తమకు న్యాయం చేయాలని గోరంట్లకు చెందిన బిరుదు బాబు, వారి పిల్లలతో కలిసి స్పందనలో అర్జీ అందించాడు. గోరంట్లలోని ఎన్ఐడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న డ్రీమ్ చైల్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో తమ పిల్లవాడు అభిషేక్‌ను రెండేళ్లుగా చదివిస్తున్నానని, ఇప్పుడు 7వ తరగతిలో ఉన్నాడని, అయితే గతేడాది, ఈ సంవత్సరం అమ్మఒడి రాలేదని తెలిపాడు. ఇటీవల స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరెడ్డి తనకు ఫోన్ చేసి మీ బాబు పేరు లక్ష్య అనే స్కూల్లో లాగిన్ అయ్యి ఉందని చెప్పటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఆ స్కూల్‌కు తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. డ్రీమ్ చైల్డ్ అని గతేడాది ఉన్న పేరును ఈ సంవత్సరం ఇండో బ్రిటీషు ఇంటర్నేషనల్ స్కూల్ అని పేరు మార్చారన్నారు. ఈ విధంగా సంవత్సరానికో పేరు మార్చుతూ విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారన్నారు. అదే విద్యా సంస్థలో జూనియర్ ఇంటర్ చదువుతున్న తమ పాప నిస్సీ వద్ద ఒరిజినల్ సర్టిఫికెట్లు, రూ.40వేల డబ్బులు తీసుకొని, సర్టిఫికెట్లు మాత్రమే ఇచ్చారని, డబ్బులు ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. మా పిల్లలు ఇద్దర్నీ ఇంటికి పంపించేశారని, చదువులు ఆగిపోయా యన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.

వైద్య విద్య సీట్లు విక్రయం దుర్మార్గం

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజిల్లో సీట్లను అమ్మకానికి పెడుతూ విద్యావ్యాపారం చేయటాన్ని నిరశిస్తూ టిడిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం స్పందనలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం దుర్మార్గం అన్నారు. కన్వీనర్ కోటాలో 50 శాతం సీట్లు, సెల్ఫ్‌ఫైనాన్స్ విధానంలో 35 శాతం సీట్లు, మిగిలిన 15 శాతం సీట్లు ఎన్నారై కోటాలో భర్తీ చేసేందుకు సిద్ధపడటం బాధాకరమన్నారు. ఈ నిర్ణయంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అధికంగా నష్టపోతున్నారన్నారు. దాదాపు 160 సీట్లు ఆయా తరగతుల విద్యార్థులకు దూరం అవుతాయన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు రిజర్వేషన్ ప్రకారం దక్కాల్సిన సీట్లు అమ్ముకోవటం అంటే వారి జీవితాన్ని అమ్మకానికి పెట్టటమేనని, తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రెండ్రోజుల్లో రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలి

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

వర్షాల వలన నగరంలో గోతులు ఏర్పడిన ప్రధాన రహదారులకు రెండ్రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమ వారం జిఎంసి కౌన్సిల్ హాల్లో స్పందన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు నగరంలోని ప్రధాన రహదారులు గోతులు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిలో కొన్ని ఆర్అండ్‌బి రోడ్లు కూడా ఉన్నాయన్నారు ప్రజల ఇబ్బందుల దష్ట్యా వాటికి 2 రోజుల్లో ఏ.ఈ.ల వారిగా మరమత్తులు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించి 40 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, బయాలజిస్ట్ మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించాలి..

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో పోలింగ్ కేంద్రాలను ఏఈఆర్‌ఓలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో ఏఈఆర్‌ఓలు, సూపర్వైజరి అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఏఈఆర్‌ఓలు తమ పరిధిలోని పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఎక్కడైనా కేంద్రాలు మార్పులు ఉంటే వెంటనే తెలియచేయాలన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.